కేటీఆర్‌తోనే ఐటీ రంగానికి అగ్రస్థానం

భద్రాచలంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు..

దుమ్ముగూడెంలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భద్రాచలం, జూలై 24 : మాజీ ఐటీ మంత్రి, టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐటీ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అగ్రగామిగా నిలపడంలో కేటీఆర్ విశేషంగా కృషిచేశారని కొనియాడారు. ఎన్నో విదేశీ కంపెనీలు తెలంగాణలో తమ కంపెనీలు స్థాపించాయన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కావూరి సీతామహలక్ష్మి, లంకపల్లి విశ్వనాథ్, ఐనాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, డానియేలు ప్రదీప్, మాచర్ల రంజిత్, పితాని భానుప్రసాద్ పాల్గొన్నారు.

చర్లలో...

చర్ల, జూలై 24 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను చర్లలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేటిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర పురోగతికి తమవంతు కృషిచేస్తామని బీఆర్ఎస్ మండల నాయకులు పోలిన లంకరాజు, సయ్యద్ అజీజ్, చింతా నాగేంద్రబాబు, రాము, తోటమల్ల రవికుమార్, కాకి అనిల్, మురళి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

దుమ్ముగూడెంలో...

దుమ్ముగూడెం, జూలై 24 : తెలంగాణ రాష్ట్ర ఉద్యమనేత కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ములకపాడు ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు బ్రెడ్, పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి, కణితి రాముడు, దామెర్ల శ్రీనివాస్, అల్లాడి వెంకట్, మోత్కూరి శ్రీకాంత్, నోముల రామిరెడ్డి, కొండపల్లి నరేంద్ర, ఖాదర్, ఆకుల అనీల్, పిసేఓడి వెంకటేశ్, అల్లాడి వినయ్, మడకం భూపతి, సోయం కృష్ణబాబు, జయసింహా, రాంబాబు, శ్రీను, రాము, కొండా అశోక్‌లు పాల్గొన్నారు.

కరకగూడెంలో..

కరకగూడెం, జూలై 24 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు బుధవారం కరకగూడెం మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం జడ్పీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, పోగు వెంకటేశ్వర్లు, రాము, రామనాథం, నరసింహారావు, రంజిత్, ప్రవీణ్, రామారావు, రామకృష్ణ, మంజూల పాల్గొన్నారు.

కరకగూడెం జడ్పీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

టేకులపల్లిలో రక్తదానం చేస్తున్న నాయకులు..

అశ్వారావుపేటలో..

వరద జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (నమస్తే తెలంగాణ): వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం బుధవారం అవగాహన కల్పించింది. ఐడీవోసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, టెన్త్ బెటాలియన్ ఎన్‌డీఆర్ఎఫ్ విజయవాడ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ పాల్గొన్నారు.

కిన్నెరసాని నుంచి నీరు విడుదల

పాల్వంచ రూరల్, జూలై 24: కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి బుధవారం రాత్రి 5,000 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. ఉదయం ఇన్‌ఫ్లో 4,000 క్యూసెక్కులు, నీటి మట్టం 402.4 అడుగులు ఉంది. సాయంత్రానికి ఇన్‌ఫ్లో 3,300 క్యూసెక్కులకు తగ్గింది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 407 అడుగులు. రాత్రికి నీటి మట్టం 402.8 అడుగులకు చేరింది. డ్యామ్ సైట్ అధికారులు ఒక గేటు ఎత్తి 5,000 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

బాబూ క్యాంప్‌లో హరితహారం

చుంచుపల్లి, జూలై 24: మండలంలోని బాబూక్యాంప్ హైస్కూల్‌లో బుధవారం హరితహారంలో కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ బదావత్ శాంతి మొక్కలు నాటారు. హెచ్ఎం నీరజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఎంఈవో జుంకీలాల్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఈజీఎస్ టీఏ స్వాతి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

అన్నపురెడ్డిపల్లి, జూలై 24: మద్యానికి బానిసగా మారిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాలు.. అన్నపురెడ్డిపల్లికి చెందిన బాణావత్ సీతారాములు(47) మద్యానికి బానిసగా మారాడు. మద్యానికి డబ్బులు ఇవ్వాలంటూ ఇంట్లో గొడవ చేసి బయటకి వెళ్లాడు. గ్రామంలోని అంకమ్మ తల్లి దేవాలయం వద్ద పురుగుల మందు తాగి పడిపోయాడు. అక్కడి పూజారి ఇచ్చిన సమాచారంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో కొత్తగూడెం వైద్యశాలకు తరలించారు. అతడు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతడి కుమారుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

కొత్తగూడెం క్రైం, జూలై 24: హేమచంద్రాపురంలోగల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో కాన్ఫరెన్స్ హాల్‌ను, ఓపెన్ జిమ్‌ను ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు బుధవారం ప్రారంభించారు. నిర్మాణంలో ఉన్న పోలీస్ అధికారుల విశ్రాంతి భవనాన్ని ఎస్పీ పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు మల్లయ్య స్వామి, మడిపెల్లి నాగారాజు, చెన్నూరి శ్రీనివాస్, వెంకటేశ్వరు, ముప్పారపు కరుణాకర్, టి.రమేష్, కాగితోజు శివ ప్రసాద్, సత్యనారాయణ, నాగరాజు రెడ్డి, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోడుకు బస్సు నడపాలి

టేకులపల్లి, జూలై 24: కొత్తగూడెం నుంచి బోడు మీదుగా గుండాలకు బస్సు నడపాలని కోరుతూ ఆర్టీసీ కొత్తగూడెం డిపో మేనేజర్‌కు న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఎట్టి నరసింహారావు, డి.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **పాల్వంచ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **శ్రీమతి బారి లింగమ్మ W/o బారి నాగేశ్వరరావు, వయస్సు : 30**సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం:** ఇ.నెం.5-112/A, పాత సూరారం గ్రామం, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయిములు,తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం, ఖమ్మం జిల్లా పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన పాల్వంచ పట్టణ ప్రశాంతి నగర్ కాలనీ, యందు వార్డు నెంబరు 30, ఇంటి నెంబర్ : 30-1-65నకు సమీపమున గంది నేను మీకు విక్రయించి సర్వే నెం. 582/ఆ, మింజాపలే, **డాక్యుమెంట్ నెం. : 2871/2012**, ప్లాటు నెం. 'A' Block 51 గల దాని మొత్తం వైశాల్యం : 266.66 చ॥గ॥/222.95 చ॥మీ॥ సదరు ఆస్తికి హద్దులు :**తూర్పు**: (కొలత 40.00అలు) 20 అడుగుల వెడల్పు గల ప్రపోజ్‌డ్ రోడ్డు, **పడమర**: (కొలత 40.00అలు) మాలంపాటి కోటేశ్వరరావు గారి ప్లాటు నెం.62, **ఉత్తరం**: (కొలత 60.00అలు)మీ స్వంత ప్లాటు నెంబ : 50, **దక్షిణము**: (కొలత 60.00అలు)NP నాయుడు గారి ప్లాటు నెంబరు 52.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అమ్మ జన్మనిస్తే భద్రత పునర్జన్మనిస్తుంది

మాట్లాడుతున్న ఎంవీఐ కిషన్‌రావు

భద్రాచలం, జూలై 24 : అమ్మ జన్మనిస్తే భద్రత పునర్జన్మనిస్తుందని ఎంవీఐ కిషన్ రావు అన్నారు. బుధవారం భద్రాచలం ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేసే సమయంలో మానసిక ఒత్తిడికిలోను కాకూడదన్నారు. 50మంది ప్రయాణికుల ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయనే విషయాన్ని, తన కుటుంబం యొక్క అవసరాలను గుర్తుంచుకోవాలన్నారు. ఆర్టీసీలో డ్రైవర్‌ది ముఖ్య పాత్ర అని తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ.. డ్రైవర్లు డ్యూటికి వచ్చేటప్పుడు మానసిక ప్రశాంతతో రావాలని, డ్యూటీ సమయాని కంటే అరగంట ముందుగా వచ్చి బస్సు కండీషన్ చెక్‌చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు, డ్రైవర్లు, మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలి

ఏడాదికి కోటి టన్నుల పామాయిల్ అవసరం

ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

అశ్వారావుపేట టౌన్, జూలై 24 : ఆయిల్‌పామ్ సాగులో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి వరుసలో నిలపాలని, ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచే జరగాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నందున రైతులు సాగుపై దృష్టి సారించాలన్నారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో పామాయిల్ పంటలను అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం నారంవారిగూడెం పామాయిల్ నర్సరీతోపాటు అశ్వారావుపేట, దమ్మపేట పామాయిల్ ఫ్యాక్టరీలను సందర్శించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వానకాలం సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా రైతుల దృష్టి ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లించేందుకు ప్రభుత్వం అవగాహన కల్పిస్తోందన్నారు. పామాయిల్ హబ్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారడం అభినందనీయమని, ఇది మరింతగా అభివృద్ధి చెంచాలని ఆయన ఆకాంక్షించారు. దేశానికి ఏడాదిలో కోటి టన్నుల పామాయిల్ అవసరముందని, కానీ 3 లక్షల టన్నులే అందుబాటులో ఉన్నదని, మిగతాది మలేషియా, ఇండోనేషియా వంటి దేశాల నుంచి దిగుమతి

గెలలను పరిశీలిస్తున్న చైర్మన్ జంగా రాఘవరెడ్డి

చేసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని భూములు పామాయిల్ సాగుకు అనుకూలమని, ఆ దిశగా సాగు మరింత పెరిగేలా అధికారులు రైతులను ప్రోత్సహించాలన్నారు. అధికారులు, సిబ్బంది కూడా ప్రభుత్వ ఆంక్షలకు అనుగుణంగా పని చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, రిసోర్స్ ట్రైనింగ్ అధికారి రాజశేఖర్‌రెడ్డి, సివిల్ ఇంజినీర్ హెచ్‌వో నాగిరెడ్డి, మేనేజర్ బాలకృష్ణ, నాగబాబు ఉన్నారు.

రెండో ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ

భద్రాచలం వద్ద తగ్గుముఖం పట్టిన గోదావరి వరద

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (నమస్తే తెలంగాణ) : ఎగువ నుంచి వరద ప్రవాహం తగ్గడంతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి తగ్గుతోంది. అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నా.. బుధవారం మొదటి ప్రమాద హెచ్చరిక ఇంకా కొనసాగుతూనే ఉంది. పట్టణంలో వరద మాత్రం ముంపు ప్రాంతాలను ఇంకా వదలడం లేదు. ఆంధ్రా ప్రాంతం అయిన కూనవరం, వీఆర్‌పురం మండలాలకు భద్రాచలం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. అయితే మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద మళ్లీ పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పేరూరు వద్ద వరద కొద్దిగా పెరుగుతున్నట్లు చెబుతున్నారు. మళ్లీ రెండో ప్రమాద హెచ్చరిక వరకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం ముంపు మండలాల్లో పర్యటించి నష్టపోయిన పంట పొలాలు, జలదిగ్బంధంలో ఉన్న గ్రామాలకు వెళ్లి పరిశీలిస్తున్నారు.

తాలిపేరు 25 గేట్ల ద్వారా నీరు విడుదల

చర్ల, జూలై 24 : చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు నుంచి బుధవారం అధికారులు 25గేట్లు పూర్తిగా ఎత్తి 23,571 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 74మీటర్లుండగా ప్రస్తుతం 70.06 మీటర్లు ఉందని అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతం నుంచి 23,777 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు పేర్కొన్నారు.

మణుగూరు వంద పడకల ఆస్పత్రిలో.. ఒకేరోజు 12 ప్రసవాలు

మణుగూరు టౌన్, జూలై 24 : మణుగూరు వంద పడకల ఆస్పత్రిలో బుధవారం ఒకేరోజు 12 మందికి ప్రసవాలు జరిగాయని సూపరింటెండెంట్ సునీల్ మజ్నేకర్ తెలిపారు. ఆస్పత్రిలో ఇప్పటికే 1,215 కాన్పులు జరగ్గా ఒకేరోజు 12 మందికి కాన్పులు జరగడం చరిత్రలో మొదటిసారి అని అన్నారు. ఏడు శస్త్రచికిత్సలు జరగ్గా, 5 సాధారణ ప్రసవాలు.. వారిలో 8మంది మగపిల్లలు నలుగురు ఆడపిల్లలు పుట్టారన్నారు. మణుగూరు, శివలింగాపురం, పినపాక, కరకగూడెం, అశ్వాపురం, పాల్వంచ, జానంపేట నుంచి ఇక్కడ కాన్పుల కోసం రాగా గైనకాలజిస్ట్, ఎనస్థీషియా ఆధ్వర్యంలో కాన్పులు జరగ్గా తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ కాన్పులు చేసిన వారిలో వైద్యులు భవానీ, కృష్ణప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ కవిత, లలిత భాయ్, ఓటీ నర్సింగ్ ఆఫీసర్ బేబి రాణి, కల్పన, లాల్‌ఖాన్‌ను కలెక్టర్ జితేష్ పాటిల్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీహెచ్ఎస్ రవిబాబు అభినందించారు.

రోగుల చికిత్సపై దృష్టిపెట్టండి

భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్

సిబ్బందితో మాట్లాడుతున్న భద్రాద్రి కలెక్టర్ జితేష్ పాటిల్

ఇల్లెందు రూరల్, జూలై 24 : ఇల్లెందు ప్రభుత్వాసుపత్రి మరింత అభివృద్ధి కోసం సహకరిస్తానని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఆసుపత్రిని సందర్శించి అన్ని విభాగాలు, రికార్డులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి చికిత్స విధానాన్ని పరిశీలించారు. ఆసుపత్రుల్లో నర్సులు సెల్‌ఫోన్లపై దృష్టి తగ్గించి రోగుల చికిత్సపై దృష్టి పెట్టాలని, మరోసారి ఫిర్యాదు అందితే కఠినచర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కార్మికులు గదులను శుభ్రం చేసిన తర్వాత ఎవరి గదులను వారు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో కావాల్సిన ఫర్నిచర్, వర్షపు నీరు కిందికి రాకుండా స్లాబ్‌కు మరమ్మతులు చేయడం, డ్రైనేజీల్లో పారిశుధ్యం, కరెంటుషాక్ తగలకుండా పకడ్బందీగా ఎలక్ట్రికల్ మరమ్మతులు చేయించడంపై టీజీఐ ఎంఐడీసీ కాంట్రాక్టర్లకు అప్పగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్‌కు ఆదేశించారు. ఆసుపత్రికి సుమారు రూ.42 లక్షలు ఖర్చు అవుతుందని టీజీఐఎంఐడీసీ తెలియజేయగా నిధులు మంజూరు చేయిస్తానన్నారు. అనంతరం స్వీపర్లు కలెక్టర్‌ను కలిసి తమకు కొద్దినెలలుగా వేతనాలు రావడం లేదని విన్నవించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును ఆసుపత్రి చుట్టూ మెడిసిల్ ప్లాంట్‌లు బొప్పాయి, తులసి, మునగాకు చెట్ల నాటించాలని ఆదేశించారు. ఆయన వెంట డాక్టర్ రామ్‌నివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి

నెలవారీ సమీక్షలో ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, జూలై 24 : ప్రజల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం జరిగిన నెలవారి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో మాట్లాడారు. విపత్కర పరిస్థితుల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. భారీవర్షాల కారణంగా ఇబ్బందులకు గురైన ప్రజలకు అండగా నిలిచిన తీరు ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఇదే తోడ్పాటునివ్వాలన్నారు. నూతన చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా బాధ్యత వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులతో కఠినంగా వ్యవహరించాలన్నారు. భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంఖ్వార్, పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, ఇల్లెందు డీఎస్పీ చంద్ర భాను, మణుగూరు డీఎస్పీ వి. రవీందర్ రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, డీపీవో కార్యాలయ ఏవో జయరాజు, ఇతర విభాగాలు, సబ్‌డివిజన్ల సీఐలు, ఎస్సైలు, సిబ్బంది ఈ సమీక్షలో పాల్గొన్నారు.

మావోయిస్టు పార్టీ మిలీషియా డిప్యూటీ కమాండర్ అరెస్ట్

వివరాలు వెల్లడించిన భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్

వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ అంకిత్‌కుమార్

బూర్గంపాడు/చర్ల, జూలై 24 : మావోయిస్టు పార్టీ మిలీషియా డిప్యూటీ కమాండర్ సమ్మయ్యను అరెస్టు చేసినట్లు భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన భద్రాచలంలో విలేకరులకు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తాలిపేరు లెఫ్ట్ కెనాల్ వద్ద సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోతున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఆయనను విచారించగా.. చర్ల మండలం కలివేరు పంచాయతీ పరిధిలోని రాజిబెల్లి కాలనీకి చెందిన కారం సమ్మయ్య అని తేలింది. ఆరేళ్ల నుంచి మావోయిస్టు పార్టీకి కొరియర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అతడి వద్ద నుంచి పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ వివరించారు.

జిన్నెలగూడెం హెల్త్ క్యాంప్

ఆళ్ళపల్లి, జూలై 24 : మండలపరిధిలోని మర్కోడు పంచాయతీ జిన్నెలగూడెంలో బుధవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ రేవంత్ హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో 16మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నలుగురికి జ్వరం ఉన్నట్లు గుర్తించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాదులపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీదర్‌బాబు, సిబ్బంది నరేశ్, ఆశా వర్కర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టండి: డీఎల్‌పీవో సుధీర్

మాట్లాడుతున్న డీఎల్‌పీవో సుధీర్

పర్ణశాల, జూలై 24 : కుండపోతగా కురిసిన వర్షాలకు గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని డీఎల్‌పీవో సుధీర్ అధికారులకు సూచించారు. బుధవారం గోదావరి వరద కొంత తగ్గడంతో పర్ణశాలలో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. యాత్రికులు ఎక్కువగా వచ్చే పర్ణశాల పుణ్యక్షేత్రంలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో ముత్యాలరావు, కార్యదర్శి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

పండ్ల తోటలతో మంచి లాభాలు

టేకులపల్లి, జూలై 24: ప్రతి సంవత్సరం ఒకే రకమైనవి కాకుండా ప్రత్యామ్నాయంగా పండ్ల తోట లు సాగు చేస్తే మంచి లాభాలు వస్తాయని జిల్లా అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో విద్యాచందన అన్నారు. మండలంలోని సులానగర్, తావూర్యతండా గ్రామాల్లోని ముగ్గురు రైతులు (అరవ పాపారావు, మూడ్ ఇందు, భూక్యా శంకర్) ప్రత్నామ్నాయంగా మామి డి, పామాయిల్ సాగు చేశారు. ఈ తోటలను ఆమె బుధవారం పరిశీలించారు. ఎప్పుడూ సాగు చేస్తున్న పత్తి, మిర్చికి బదులుగా పండ్ల తోటలు సాగు చేసిన రైతులను అభినందించారు. ఎంపీవో లక్ష్మీగణేష్ గాంధీ, ఏపీవో కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శులు పవిత్ర, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న క్రీడాప్రతినిధులు

కొత్తగూడెం టౌన్, జూలై 24: వచ్చే నెల 18న నల్గొండ జిల్లా భువనగిరిలో జరిగే జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల బ్రోచర్‌ను జిల్లా క్రీడాసంఘాల ప్రతినిధులు కాశీహుస్సేన్, మొగిలి, ఆదినారాయణ ఆవిష్కరించారు. స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు శివకోటి, ఎం.శ్రీనివాస్, ఎం.రమేష్, స్వాతిముత్యం, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ భద్రాద్రి నూతన అధ్యక్షునిగా ఆకిశెట్టి

భద్రాచలం, జూలై 24 : గ్రీన్ భద్రాద్రి నూతన అధ్యక్షునిగా ఆకిశెట్టి ఉమాశంకర్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలో గ్రీన్ భద్రాద్రి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం 2024-25 సంవత్సరానికి గానూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఉమాశంకర్‌నాయుడు, పామరాజు తిరుమల రావు, కోశాధికారిగా లకావత్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షునిగా ఆర్ రామకృష్ణారెడ్డి, మహిళా కార్యదర్శిగా పూసం రవికుమార్‌ను ఎంపికచేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి మాజీ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటా ఇన్నోవేటర్' పోస్టర్ ఆవిష్కరణ

పాల్వంచ రూరల్, జూలై 24: ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమ పోస్టర్‌ను ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కొత్త ఆలోచనలతో, ఆవిష్కరణలతో ముందుకొచ్చే పల్